## విద్యాశాఖకు మంత్రి లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

మొదటి పేజి తరువాయి

అసలు ఈ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు ఎవరు...? ఆయన ఏ ప్రపంచంలో సేదతీరుతున్నారు..? విద్యాశాఖ మంత్రి లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే ఫైర్ అయ్యారు. ఉపాధ్యాయుల అవసరం ఉందంటూ హడావుడిగా పరీక్షలు నిర్వహించిన ప్రభుత్వం.. ఇప్పుడు ఫలితాలు ఎందుకు విడుదల చేయడం లేదని నిలదీశారు. తెలంగాణ ప్రభుత్వం ఆగమేఘాల మీద డీఎస్సీ పరీక్షలు జూలై 18 నుండి ఆగస్టు 5 వరకు ఆన్‌లైన్ (సీబీటీ) లో నిర్వహించిందని, చాలా మంది అభ్యర్థులు వాయిదా వేయాలని వేడుకున్నా పట్టించుకోలేదని విమర్శించారు. తొందరగా టీచర్ల అవసరముందని ప్రభుత్వం హడావుడిగా పరీక్షలు నిర్వహించిందని ఆరోపించారు. అంతా ఆన్‌లైన్ పరీక్ష అయినప్పుడు దీనికి సంబంధించిన నియామక భర్తీ ప్రక్రియ ఎందుకు నత్త నడకన సాగుతోంది అని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. అభ్యర్థులకు ఫలితాలు తొందరగా ఇచ్చి, జనరల్ ర్యాంకింగ్స్ ప్రకటించి, నియామక పత్రాలు అందజేస్తే వారు త్వరగా బడులకు వెళ్లి పిల్లలకు పాఠాలు బోధిస్తారని ఆయన తెలిపారు. వారం రోజుల్లో డీఎస్సీ ఫలితాలు విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారని, అలాగే సెప్టెంబర్ 5వ తేదీ వరకు నియామకాలు చేపడుతామని కూడా హామీ ఇచ్చారని... కానీ అమలుకు నోచుకోవడం లేదని ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. రాష్ట్ర ఖజానాలోని సొమ్మును కొడంగల్, ఢిల్లీకి తరలించినట్లు అనిపిస్తుందని పేర్కొన్నారు. అందుకే జీతాలకు డబ్బుల్లేక, గురుకుల టీచర్లకే ఐదు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. ఇక డీఎస్సీ టీచర్లకు ఎక్కడ్నుంచి తీసుకొచ్చి ఇవ్వాలనే ధోరణిలో ప్రభుత్వం ఉందన్నారు. హైడ్రా పేరుతో అందరి దృష్టి మళ్లించి, వచ్చే ఏడాది నియామక పత్రాలు ఇవ్వాలని కాంగ్రెస్ సర్కార్ కుట్ర చేస్తున్నట్లు అనిపిస్తుందని ఆయన తెలిపారు.

## వైవీ సుబ్బారెడ్డి విచారణకు హాజరు కావాల్సిందే: పవన్ కల్యాణ్

అమరావతి: సనాతన ధర్మం జోలికి రావద్దంటూ వైసీపీ నేతలను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో అపవిత్రం జరిగిందంటే చాలా ఆవేదన కలుగుతోందని చెప్పారు. వైసీపీ నేతలు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి నిన్న తిరుమలలో హైడ్రామా చేశారని దుయ్యబట్టారు. విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గగుడిలో ఆలయ మెట్లను ఈరోజు పవన్ శుభ్రం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నేతలపై మండిపడ్డారు. తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంలో గతంలో టీటీడీ ఛైర్మన్ గా పని చేసిన వైవీ సుబ్బారెడ్డి విచారణ ఎదుర్కోవాల్సిందేనని పవన్ చెప్పారు. గతంలో టీటీడీ ఈవోగా పని చేసిన ధర్మారెడ్డి ఎక్కడున్నారో కూడా తెలియడం లేదని విమర్శించారు. లడ్డూ అంశంపై వైసీపీ నేత పొన్నవోలు సుధాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని అన్నారు. పొన్నవోలు మదమెక్కి మాట్లాడారని... ప్రస్తుత పరిస్థితుల్లో పొగరుగా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తప్పు జరిగితే ఒప్పుకోవాలని... లేకపోతే సంబంధం లేదని చెప్పాలని అన్నారు. ధర్మాన్ని కాపాడే బాధ్యత మీమీద లేదా? అని ప్రశ్నించారు. సినీ నటుడు ప్రకాశ్ రాజ్ తన గురించి మాట్లాడారని... ఏం జరిగిందో తెలుసుకుని ఆయన మాట్లాడాలని పవన్ అన్నారు. తాను అన్ని మతాలను గౌరవిస్తానని, ఏ మతాన్ని విమర్శించనని చెప్పారు. సనాతన ధర్మంపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తప్పు జరిగితే మాట్లాడొద్దా? అని ప్రశ్నించారు. సెక్యులరిజం అంటే టూ వే అని... వన్ వే కాదని చెప్పారు. ఇష్టం వచ్చినట్టు మాట్లాడొద్దని ప్రకాశ్ రాజ్ ను హెచ్చరించారు.

## నటుడు విజయ్ సంచలన నిర్ణయం.. 27న సమావేశానికి వారికి నో ఎంట్రీ

ఢిల్లీ: తమిళగ వెట్రి కళగం (టీవీకే) పేరుతో రాజకీయ పార్టీ స్థాపించిన తమిళ అగ్రనటుడు విజయ్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఈ నెల 27న పార్టీ పార్టీ తొలి రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నారు. ఈ కాన్ఫరెన్స్‌కు మద్యం తాగి వచ్చే సభ్యులను అనుమతించ కూడదని నిర్ణయించారు. అంతేకాదు, సమావేశానికి వచ్చే వారికి ఉండాల్సిన కొన్ని నిబంధనలు కూడా విధించారు. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి, పుదుచ్చేరి మాజీ ఎమ్మెల్యే ఎన్. ఆనంద్ మార్గదర్శకాలు జారీచేశారు. సదస్సుకు హాజరయ్యే సభ్యులు మద్యం తాగివస్తే వారిని దూరంగా ఉంచుతామని ఆ మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. సదస్సుకు హాజరయ్యే మహిళా సభ్యులు, సానుభూతిపరుకు అవసరమైన రక్షణ కల్పించాలని కార్యకర్తలకు ఆనంద్ సూచించారు. అలాగే, కాన్ఫరెన్స్‌కు హాజరయ్యేందుకు వచ్చేవారు రోడ్డుపై ఇతర వాహనాలకు అంతరాయం కలగకుండా చూసుకోవాలని, బైక్‌పై వచ్చేవారు స్టంట్స్ చేయవద్దని కోరారు. సమావేశం సమయంలో విధులు నిర్వర్తించే వైద్య బృందం, ఫైర్, రెస్క్యూ సిబ్బందికి తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కాగా, ఈ నెల 23నే కాన్ఫరెన్స్ నిర్వహించాల్సి ఉండగా వివిధ కారణాలతో దానిని వాయిదా వేశారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ పోటీ చేస్తుందని విజయ్ ఇప్పటికే ప్రకటించారు.

## హైడ్రా భయంతో కుంట అలుగు తెంపిన స్థానికులు

హైదరాబాద్ : హైదరాబాద్ పరిధిలోని చెరువులు, కుంటలను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను గుర్తించి హైడ్రా కూల్చివేతలు చేపడుతున్న విషయం తెలిసిందే. అయితే, ఈ కూల్చివేతల భయంతో మంచిరేవులలో కొంతమంది స్థానికులు వర్షాలకు నీటితో నిండిన కుంట అలుగును తెంపేశారు. కుంట పూర్తిగా నిండడం, మళ్లీ వర్షం పడితే వరద తమ ఇళ్లల్లోకి వస్తుందనే ఆలోచనతో ఈ పని చేశారు. వరద నీరు వచ్చి చేరితే హైడ్రా దృష్టి ఎక్కడ తమ ఇళ్లపై పడుతుందోననే భయంతో పొక్లెయిన్ తెప్పించి మరీ అలుగు తెంపారు.

### అసలేం జరిగిందంటే..

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మంచిరేవుల వీరభద్రస్వామి గుట్టకు వెళ్లేదారిలో ఎకరం 29 గుంటల విస్తీర్ణంలో ఉన్న మల్లన్న కుంట నిండింది. దీంతో తమ ఇళ్ల వద్దకు నీరు చేరే అవకాశం ఉందని, వరద ముంచెత్తితే హైడ్రా ఎక్కడ తమ ఇళ్లపైకి వస్తుందోనని కొంతమంది స్థానికులు ఆందోళన చెందారు. ఆ ప్రమాదం లేకుండా సోమవారం పొక్లెయిన్ తీసుకువచ్చి అలుగును కొంత తొలగించి నీటిని బయటికి వదిలారు. ఈ చర్యలను మరికొంతమంది అడ్డుకుని అధికారులకు సమాచారం అందించారు. దీనిపై తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి స్పందించి వీఆర్ఏలను అక్కడికి పంపించారు. వీఆర్ఏలు బి.మల్లేష్, అచ్యుత్‌లు అలుగును పరిశీలించి స్థానికులను విచారించారు. అనంతరం విషయాన్ని నీటిపారుదల శాఖ అధికారులకు తెలియజేశారు. కుంట అలుగు ధ్వంసం చేసిన ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## ఆరేళ్ల పాపపై అత్యాచార యత్నం.. ఆపై హత్య చేసిన స్కూల్ ప్రిన్సిపాల్

ఢిల్లీ: ఒకటో తరగతి చదువుతున్న ఆరేళ్ల పాపపై ఆ స్కూలు ప్రిన్సిపాల్ అఘాయిత్యానికి పాల్పడ్డాడు.. తన వికృత చేష్టలను అడ్డుకుందనే కోపంతో గొంతుపిసికి చంపేశాడు. ఆపై మృతదేహాన్ని స్కూలు ఆవరణలో పడేసి ఏమీ తెలియనట్టు నటించాడు. పోలీసుల విచారణలో నిజం బయటపడడంతో కటకటాల పాలయ్యాడు. గుజరాత్ లోని దహోద్ జిల్లాలో జరిగిందీ దారుణం. పోలీసుల వివరాల ప్రకారం.. దహోద్ జిల్లాలోని ఓ స్కూలు ప్రిన్సిపాల్ ఓ చిన్నారిని రోజూ తన కారులో స్కూలుకు తీసుకెళ్లేవాడు. పాప తల్లిదండ్రులతో పరిచయం ఉండడం, అదే స్కూలులో పాప చదువుతుండడంతో నమ్మి పంపించేవాళ్లు. రోజూలాగే గురువారం కూడా పాపను రెడీ చేసి ప్రిన్సిపాల్ తో పంపించింది. అయితే, సాయంత్రం స్కూలు టైమ్ అయిపోయినా పాప ఇంటికి చేరలేదు. ఏం జరిగిందోనని ఆందోళన పడుతూ స్కూలుకు వెళ్లిన పాప తల్లిదండ్రులకు పాప మృతదేహం కనిపించింది. స్కూలు ఆవరణలో అప్పటికే పాప మృతదేహాన్ని గుర్తించిన టీచర్లు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు.. స్కూలు టీచర్లను, పాప క్లాస్ మేట్లను విచారించారు. ఆ రోజు అసలు పాప స్కూలుకే రాలేదని వారు చెప్పారు. పాప తల్లి మాత్రం రోజూ లాగే పాపను ప్రిన్సిపాల్ తో పంపించానని చెప్పింది. ప్రిన్సిపాల్ ను ప్రశ్నించగా.. పాపను స్కూలు దగ్గర దింపేసి వేరే పనిమీద వెళ్లిపోయానని చెప్పాడు. అయితే, ప్రిన్సిపాల్ తీరు అనుమానాస్పదంగా కనిపించడం, పాపను చివరిసారిగా చూసింది అతడొక్కడే కావడంతో పోలీసులు అనుమానించి గట్టిగా విచారించారు. దీంతో పాపను తానే హత్య చేసినట్లు ప్రిన్సిపాల్ ఒప్పుకున్నాడు. కారులో స్కూలుకు వస్తుండగా మధ్యలో లైంగికంగా వేధించానని, తన చేష్టలకు పాప అరవడంతో గొంతు పిసికి చంపేశానని చెప్పాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి ప్రిన్సిపాల్ ను అరెస్టు చేశారు.


## ఓటుకు నోటు కేసులో 16న విచారణకు రావాలి : సీఎం రేవంత్ రెడ్డికి నాంపల్లి కోర్టు ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

విచారణకు మత్తయ్య హాజరవ్వగా..కేసులోని ఇతర నిందితులు గైర్హాజరయ్యారు. ఈడీ కేసు విచారణలో నిందితులు హాజరు కాకపోవడంపై నాంపల్లి ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. తదుపరి విచారణకు తప్పకుండా హాజరుకావాల్సిందేనని స్పష్టం చేసింది. వచ్చేనెల 16వ తేదీకి విచారణను వాయిదా వేసింది. ఆ రోజు సీఎం రేవంత్ సహా నిందితులు అందరూ కోర్టుకు హాజరు కావాలని స్పష్టం చేసింది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసును తెలంగాణ నుంచి మధ్యప్రదేశ్ భోపాల్ కోర్టుకు బదిలీ చేయాలంటూ మాజీ మంత్రి జి.జగదీశ్ రెడ్డి పిటీషన్ ను ఇటీవలే సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ కేసు విచారణ కొనసాగిస్తున్న నాంపల్లి కోర్టు తదుపరి విచారణకు హాజరుకావాలని సీఎం రేవంత్ రెడ్డిని ఆదేశించడం సంచలనంగా మారింది. 2015లో తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ జరిగిమెల్సీ ఎన్నికల్లో నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్ సన్ ను టీడీపీ పార్టీకి మద్ధతుగా వ్యవహరించమని డబ్బు ఆశచూపిన ఆరోపణలపై అప్పటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డిపై ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. స్టీఫెన్ సన్ ఇంట్లో రేవంత్ రెడ్డి డబ్బు సంచులతో ఉన్నట్లు ఉన్న వీడియోలు అప్పట్లో సంచలనంగా మారాయి. దీంతో కేసు నమోదు చేసిన ఏసీబీ దీనిపై సుధీర్ఘంగా విచారణ జరుపుతోంది. ఇందులో భాగంగానే నాంపల్లి కోర్టు సీఎం రేవంత్ రెడ్డితో పాటు నిందితులుగా ఉన్న సెబాస్టియన్, ఉదయ్ సింహా, మత్తయ్య జెరూసలేం, సండ్ర వెంకట వీరయ్య, వేం కృష్ణ కీర్తన్‌కు సమన్లు జారీ చేసింది.?

## ప్రజలు అధికారం ఇస్తే.. సంప్రదాయాలు బ్రేక్ చేస్తారా..?

మొదటి పేజి తరువాయి



భక్తులంతా ఒకింత ఆవేదనకు గురయ్యారు. ఇందుకు గత వైసీపీ ప్రభుత్వమే కారణమంటూ ప్రభుత్వం పెద్దలు ఆరోపిస్తుండగా.. వైసీపీ కూడా దానిపై ఎదురుదాడికి దిగింది. అప్పటి నుంచి వైసీపీ నేతలు, కూటమి నేతల మధ్య మాటలు కొనసాగుతూనే ఉన్నాయి. మరోవైపు.. రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత దీక్ష కూడా తీసుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పెద్ద ఎత్తున మద్దతుగా నిలిచారు. ఆలయాల్లో శుద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇప్పటికే జగన్‌పై ఈ అంశంపై చంద్రబాబు నాయుడు చాలా సీరియస్‌గా ఉన్నారు. తిరుమల పవిత్రతను దెబ్బతీశారని, భక్తుల మనోభావాలను దెబ్బతీశారని సీరియస్ అయ్యారు. తాజాగా ఆయన చేసిన వైసీపీ అధినేత జగన్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ పోస్ట్ ఇప్పుడు వైరల్ అయింది. జగన్ ముందు ఆయన పెద్ద డిమాండ్ పెట్టారు. వేంకటేశ్వర స్వామి అంటే నమ్మకం ఉంటే.. అన్యమతస్తుల సంప్రదాయం ప్రకారం తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాలని, కానీ సీఎం హోదాలో జగన్ మిస్ యూజ్ చేశారని పేర్కొన్నారు. జగన్ డిక్లరేషన్ ఇవ్వకుండానే తిరుమలకు వెళ్లారని తెలిపారు. సంప్రదాయాన్ని గౌరవించకపోతే తిరుమలకు ఎందుకు వెళ్లాలి అని నిలదీశారు. ప్రజలు అధికారం కట్టబెట్టినందుకు ఇలా సంప్రదాయాలను బ్రేక్ చేయడమా అని ప్రశ్నించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా కూడా సీఎం హోదాలో జగన్ పట్టువస్త్రాలు సమర్పించిన సమయంలోనూ ఆయన డిక్లరేషన్ ఇవ్వలేదని గుర్తుచేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన పలు ఘటనలూ ఆయన ప్రస్తావించారు. తిరుమలలో లడ్డూ పోటులో అగ్ని ప్రమాదం జరిగితే.. ఇప్పుడు ఏమైందంటూ వైసీపీ నేతలు అన్నారని తెలిపారు. అలాగే.. రథం కాలిపోతే తేనెటీగలు వచ్చి రథాన్ని కాల్చేశాయని ప్రజలను తప్పుదోవ పట్టించారని అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వం హయాంలో ఇలా చాలా ఘటనలపై నిర్లక్ష్యంగా వ్యవహరించి హిందువుల మనోభావాలను దెబ్బతీశారని పేర్కొన్నారు. హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా జగన్ సైలెంటుగా ఉండిపోయారని, భక్తుల మనోభావాలను దెబ్బతీశారని పేర్కొన్నారు. జగన్ ఇప్పటికీ తిరుమల శ్రీవారిని దర్శించుకోవచ్చని, కానీ ఆయనకు వేంకటేశ్వర స్వామిపై నమ్మకం ఉన్నదా లేదా అనేది కూడా ముఖ్యమని పేర్కొన్నారు. ఇటు తిరుమల లడ్డూ ఉదంతంపై తెలుగు రాష్ట్రాల్లో ఇంకా నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆలయాన్ని శుద్ధి చేశారు. మరోవైపు.. లడ్డూ ప్రసాదం కల్తీని నిరసిస్తూ ఏపీ, తెలంగాణ సాధు పరిషత్ ఆధ్వర్యంలో స్వామిజీలు తిరుమలలో ఆందోళను దిగారు. తితిదే పరిపాలన భవనం ఎదుట నిరసనకు దిగారు. 'సేవ్ తిరుమల.. సేవ్ తితిదే' అంటూ నినాదాలు చేశారు. ఆలయాల్లో అన్యమతస్తులను ఉద్యోగులుగా నియమించవద్దని డిమాండ్ చేశారు. గత పాలకమండలి ఛైర్మన్లు వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, అప్పటి ఈవోలు జవహర్ రెడ్డి, ధర్మారెడ్డి తదితరులపై చర్యలు తీసుకోవాలని ఈ ధర్నా చేపట్టారు.

## రేవంత్ రెడ్డి అన్నకు ఒక న్యాయం.. పేదలకు ఒక న్యాయమా..

మొదటి పేజి తరువాయి



దూరంగా ఉంటూ వస్తున్నారు. బీఆర్ఎస్ బీ ఫామ్ పై గెలిచిన వీరు.. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంటున్నారనేది టాక్. కొందరు అధికారికంగా చేరినప్పటికీ ఇంకా దానిపై ఎలాంటి క్లారిటీ లేదు. దాంతో ఇటీవల రాష్ట్రంలో ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై ఏ స్థాయిలో రచ్చ జరిగిందో చూశాం. అందు లోనూ.. ఇద్దరు ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, కౌశిక్ రెడ్డి మధ్య వారం రోజుల పాటు యుద్ధమే కొనసాగింది. మరోవైపు.. నలుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంపై ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించారు. స్పందించిన హైకోర్టు అసెంబ్లీ స్పీకర్‌కు పలు ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా.. శేరిలిం గంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి పీఏసీ ఛైర్మన్ పదవి ఇవ్వడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి భగ్గుమన్నారు. బీఆర్ఎస్ బీ ఫామ్ పై గెలిచి ఛైర్మన్ పదవి తీసుకోవడంపై ఫైర్ అయ్యారు. వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలా ఒకరిపై ఒకరు సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకున్నారు. చివరకు కేసుల వరకూ ఈ ఘటన వెళ్లింది. అయితే.. ఫిరాయింపు అంశాన్ని ముందు నుంచి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తప్పుపడుతున్నారు. అందులో భాగంగా నలుగురి ఎమ్మెల్యేల విషయంలో ఆయన మరింత సీరియస్‌గా ఉండడంతో ఆయా చోట్ల ఉప ఎన్నికలు తప్పవంటూ చెప్పుకొస్తున్నారు. కౌశిక్ రెడ్డి వివాదం జరిగిన నేపథ్యంలోనూ.. హైకోర్టు ఫిరాయింపు ఎమ్మెల్యేల పట్ల తీర్పునిచ్చిన సందర్భంలోనూ ఆయన ఉప ఎన్నికలు వస్తాయంటూ వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు తాజాగా మరోసారి ఆయన ఉప ఎన్నికల ప్రస్తావనాన్ని తీసుకొచ్చారు. నాలుగు నియోకజవర్గాల అంశాన్ని కాకుండా ఈసారి శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆయన టార్గెట్ చేశారు. ఆ నియోజకవర్గానికి తప్పకుండా ఉప ఎన్నిక తప్పదని చెప్పారు. ఈ రోజు ఆయన శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నేతలతో సమావేశం కాగా.. వారితో ఈ వ్యాఖ్యలు చేశారు. అధికారంలో లేనప్పటికీ పార్టీ మీద అభిమానంతో ఇంతమంది సమావేశానికి వచ్చారని, గాంధీకి బీఆర్ఎస్ పార్టీ ఏం తక్కువ చేసిందని ఆయన పార్టీ మారిందని ప్రశ్నించారు. రేవంత్ చేస్తున్న దిక్కుమాలిన రాజకీయం ప్రజలు చూస్తున్నారని, ఎక్కువ కాలం ఇది నడవదని జోస్యం చెప్పారు. రైతు భరోసా లేదు.. ముఖ్యమంత్రికి కుర్చీకే భరోసా లేదని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్ వచ్చి డ్రామాలు ఆడారని, కానీ నిరుద్యోగులకు మాత్రం ఈ ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. దమ్ముంటే ముందు పట్నం మహేందర్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిల నిర్మాణాలు కూల్చాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి అన్నకు ఒక న్యాయం.. పేదలకు ఒక న్యాయమా అని నిలదీశారు. కేటీఆర్ మరోసారి ఉపఎన్నికల ప్రస్తావన తీసుకురావడంతో ఇప్పుడు జకవర్గ ప్రాష్ట్రవ్యాప్తంగా అందులోనూ శేరిలింగంపల్లి నియోజజల్లో చర్చకు దారితీసింది. ఒకవేళ ఉపఎన్నిక వస్తుందా..? వస్తే మళ్లీ ఎవరు బరిలో నిలుస్తారు..? అంటూ అప్పుడే చర్చలు మొదలయ్యాయి. కేటీఆర్ వ్యాఖ్యలతో అటు బీఆర్ఎస్ నేతల్లోనూ అదో ఉత్సహం కనిపించింది. మరోసారి బీఆర్ఎస్ పార్టీనే గెలిపించుకుంటామని ఆ సమావేశంలో వారు ముక్తకంఠంతో చెప్పినట్లుగా సమాచారం.

## ఎందరో దేశాధినేతలు.. మరెందరో సీఈవోలతో భేటీ..

మొదటి పేజి తరువాయి

ప్రపంచ నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వ హించారు. అమెరికా పర్యటనలో చివరి రోజు బిజీబిజీగా గడిపారు ప్రధాని మోదీ.. అమెరికా టెక్ కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.ప్రధాని మోదీ తన అద్భుతమైన పర్యటన ముగించుకుని న్యూఢిల్లీకి తిరిగి వస్తున్నారని భారత విదేశాంగ శాఖ పేర్కొంది. అమెరికా పర్యటనలో ప్రధాని మోదీ ఎజెండా అనేక ముఖ్యమైన కార్యక్రమాలతో నిండిపోయింది. మొదటి రోజు, ఆస్ట్రేలియన్ ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్, జపాన్ ప్రధాన మంత్రి ఫుమియో కిషిడాతో జో బిడెన్ స్వస్థలమైన విల్మింగ్టన్, డెలావేర్‌లో సమావేశమయ్యారు. అక్కడ నలుగురు నాయకులు క్వాడ్ సమ్మిట్‌కు హాజం ‌య్యారు. సమావేశం సందర్భంగా, జనరల్ అటామిక్స్ తయారు చేస్తున్న 31 యంక్యూ-9బి సాయుధ డ్రోన్‌ల కొనుగోలుపై బిడెన్, మోదీ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. అంతేకాకుండా, రక్షణ హార్డ్‌వేర్ సరఫరాను పెంచడం గురించి కూడా ఇరువురు నేతలు చర్చలు జరిపారు. కాగా, అమెరికాకు స్మగ్లింగ్ చేసిన 297 పురాతన వస్తువులను బిడెన్ ప్రధాని మోదీకి తిరిగి ఇచ్చారు. క్వాడ్ సమ్మిట్ సందర్భంగా ఆస్ట్రేలియా, జపాన్ నాయకులతో మోదీ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. పరస్పర ప్రయోజనం కోసం సహకారాన్ని మరింతగా పెంచు కోవాలని నిర్ణయించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును ప్రోత్సహించే లక్ష్యంతో చర్చలు జరిగాయి. క్వాడ్ సమ్మిట్‌లో, సహకారం, అనుసంధానం ద్వారా అభివృద్ధికి భారతదేశం నిబద్ధతను మోదీ నొక్కిచెప్పారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో క్యాన్సర్‌తో పోరాడటానికి క్వాడ్ క్యాన్సర్ మూన్‌షాట్ చొరవను కూడా సమ్మిట్ ప్రకటించింది. గర్భాశయ క్యాన్సర్‌తో పోరాడటానికి భారతదేశం 7.5 మిలియన్ డాలర్లను సాయం చేసకోవాలని క్వాడ్ దేశాలు నిర్ణయించాయి. మోదీ పర్యటన రెండో రోజుగా న్యూయార్క్‌కు తీసుకెళ్లారు. అక్కడ భారీ సంఖ్యలో హాజరైన భారతీయ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్ఆర్ఐ కొలీజియంలో 13 వేల మందికి పైగా అమెరికన్-భారతీయులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. భారతదేశ భవిష్యత్తు గురించి ప్రధాని మోదీ తన దృష్టిని ప్రదర్శించారు. ఇదిలా ఉండగా, తన అమెరికా పర్యటనలో రెండో రోజున, బోస్టన్, లాస్ ఏంజెల్స్‌లో కొత్త కాన్సులేట్‌లను ప్రారంభిస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు.

భారతదేశం-అమెరికా సంబంధాలను బలోపేతం చేయడంలో భారతీయ-అమెరికన్ కమ్యూనిటీ వారి పాత్రను ప్రధాని మోదీ ప్రశంసించారు. వారిని భారతదేశ బ్రాండ్ అంబాసిడర్‌లుగా పిలుస్తున్నారు. న్యూయార్క్‌లో, మోదీ పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్‌ను కూడా కలుసుకున్నారు. గాజాలో మానవతా సంక్షోభంపై ఆందోళన వ్యక్తం చేశారు. శాంతి కోసం భారతదేశం మద్దతును పునరుద్ఘాటించారు. భారతదేశం వృద్ధి అవకాశాలను, వివిధ రంగాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంభావ్య ప్రయోజనాలను ప్రస్తావిస్తూ.. అగ్రశ్రేణి యుఎస్ టెక్ కంపెనీల సిఈవో లతో రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రధాని మోదీ అమెరికా పర్యటన చివరి రోజు తయారీ, ఆవిష్కరణకు భారత్‌ను గమ్యస్థానంగా చూడాలని అమెరికన్ టెక్ కంపెనీలకు మోదీ విజ్ఞప్తి చేశారు. భారత్‌తో కలిసి అభివృద్ధి, డిజైన్, ఉత్పత్తి చేయాలని సూచించారు. అమెరికాలోని న్యూయార్క్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రధాని మోదీ ప్రపంచ ప్రఖ్యాత టెక్నాలజీ దిగ్గజాలతో సమావేశమయ్యారు. అసెంచర్, అడోబ్, గూగుల్, ఐబియం సహా 15 ప్రఖ్యాత కంపెనీల సిఈవో లు, ఛైర్మన్లు ఇందులో పాల్గొన్నారు. గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్, అడోబ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శంతను నారాయణ్, ఎన్విడియా సీఈవో జెన్‌సెన్ హాంగ్ సహా 15 కంపెనీల సీఈవోలు ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు.

పలు టెక్ కంపెనీల సీఈవోలతో సక్సెస్‌ఫుల్‌గా చర్చలు జరిగాయని, టెక్నాలజీ, ఇన్నోవేషన్ తదితర అంశాల గురించి చర్చించామని మోదీ తెలిపారు. మేడ్ బై ఇండియా గురించి ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు వెల్లడించారు. ప్రపంచంలో మేటి కార్పొరేట్ దిగ్గజాలతో కలిసి ఒకే వేదికపై కూర్చోవడం చాలా ఆనందంగా ఉందన్నారు మోదీ. భారత్‌లో సమర్ధవంతమైన డిజిటల్ ఏకోసిస్టమ్ ఉంది. భారత్ స్టార్టప్ హబ్‌గా ఉంది.. ప్రపంచంలో యూత్ టాలెంట్ కూడా భారత్ లోనే ఎక్కువగా ఉంది. పదేళ్ల నా పాలన చూసి ప్రజలు మళ్లీ ఆశీర్వదించారు. పెట్టుబడులు పెట్టే వారిని భారత్‌లో మంచి అవకాశాలు ఉన్నాయి. అద్భుతమైన పాలసీలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. భారత్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ఉన్న అవకాశాలను తాము అన్వేషిస్తామని గూగుల్ %జజూ% సుందర్ పిచాయ్ అన్నారు. న్యూయార్క్‌లో ప్రధాని మోదీ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో టెక్ దిగ్గజాలతో కలిసి పిచాయ్ పాల్గొన్నారు. డిజిటల్ ఇండియా విజన్‌తో భారతదేశాన్ని మార్చేందుకు ప్రధాని మోదీ దృష్టి సారించారని తెలిపారు. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ప్రసంగించారు మోదీ.. యుఎన్ సమ్మిట్ ఆఫ్ ఫ్యూచర్‌లో కీలక ఉపన్యాసం చేశారు.

## రేవంత్ రెడ్డి మోసాన్ని బయటపెట్టినందుకు కాంగ్రెస్ సీనియర్లు అభినందించారు

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. కాంగ్రెస్ సీనియర్ల నుంచి తనకు అభినందనలు వస్తే, తెలంగాణ బీజేపీ నేతలు ఈ విషయంలో మౌనంగా ఉండటం తనకు ఆశ్చర్యం కలిగిస్తోందని పేర్కొన్నారు. తమకు ఏమి తెలియనట్లు, వినబడనట్లు బీజేపీ నేతల వ్యవహారం ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి, బీజేపీ నేతల మధ్య అద్భుతమైన ప్రేమకథ నడుస్తోందని చురక అంటించారు. అమృత్ టెండర్లలో రాష్ట్ర ప్రభుత్వం భారీ అవినీతికి పాల్పడిందని కేటీఆర్ గత కొన్ని రోజులుగా ఆరోపిస్తున్నారు. నిజాలు నిగ్గు తేల్చాలంటూ కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, టోచన్ సాహుకు మూడు రోజుల క్రితం లేఖ కూడా రాశారు.

పెద్ద మనుషులను మోసం చేసిన కాంగ్రెస్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు కల్లిబొల్లి మాటలు చెప్పి పెద్దమనుషులను కూడా మోసం చేసిందని కేటీఆర్ మరో ట్వీట్‌లో విమర్శించారు. ఆసరా పెన్షన్లతో అవ్వ- తాతలకు కేసీఆర్ ప్రభుత్వం భరోసా నింపిందని, నాడు బీఆర్ఎస్ రెండు వేల రూపాయల పెన్షన్ ఇచ్చి కోడళ్ళు తమ అత్తలను ప్రేమగా చూసుకునేలా చేసిందని పేర్కొన్నారు. కేసీఆర్... బొడ్లో సంచి బరువు పెంచి అమ్మమ్మ-నాయనమ్మల గౌరవం పెంచారని పేర్కొన్నారు. రూ.4 వేలు ఇస్తానని అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు ముసలవ్వలను రోడ్డు మీదకు తీసుకువచ్చాడని విమర్శించారు. మొన్న గద్వాల్ లో అవ్వా-తాతలు రోడ్ల మీద ధర్నా చేయగా, ఈరోజు వృద్ధ దంపతులు మానకొండూర్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చారని పేర్కొన్నారు. ఇందుకు సిగ్గనిపించడం లేదా రేవంత్ రెడ్డీ? అని నిలదీశారు. తక్షణం జూటా హామీని ఆపివేసి, అవ్వలకు 4 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఏపీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ.. 20 కార్పొరేషన్లకు ఛైర్మన్ల నియామకం

మొదటి పేజి తరువాయి

ఇక ఆర్టీసీ ఛైర్మన్‌గా కొనకళ్ల నారాయణ, వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌గా అబ్దుల్ అజీజ్, శాప్ ఛైర్మన్‌గా రవి నాయుడిని, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్‌గా లంకా దినకర్‌ను ప్రభుత్వం నియమించింది. 99 మందితో మొదటి నామినేటెడ్ పదవుల జాబితాను ప్రకటించిన కూటమి ప్రభుత్వం బీసీ, ఎస్సీ, మైనార్టీ, ఎస్టీలకు పెద్ద పీట వేసింది. 11 మంది క్లస్టర్ ఇంఛార్జ్‌లకు పదవులు ఇచ్చింది. ఇందులో ఒక క్లస్టర్ ఇంఛార్జ్‌కు ఏకంగా ఛైర్మన్ పదవి దక్కడం గమనార్హం. అలాగే మరో ఆరుగురు యూనిట్ ఇంఛార్జ్‌లకు కూడా పదవులు దక్కాయి. ఇక తాజాగా ప్రకటించిన 99 పదవుల్లో యువతకు ప్రాధాన్యం దక్కింది. పార్టీ కోసం క్షేత్ర స్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలకు సీఎం చంద్రబాబు పదవులు కట్టబెట్టారు.

20 కార్పొరేషన్ల ఛైర్మన్లు వీరే..

ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ - కొనకళ్ల నారాయణ,వక్ఫ్ బోర్డు - అబ్దుల్ అజీజ్,శాప్ - రవి నాయుడు,హౌసింగ్ బోర్డు %-% బత్తుల తాతయ్య బాబు,20 సూత్రాల అమలు కమిటీ - లంకా దినకర్ (బీజేపీ),ఏపీ ట్రైకార్ - బొరగం శ్రీనివాసులు,ఏపీ మారిటైమ్ బోర్డు %-% దామచర్ల సత్య,ఎస్ఈఈడీఏపీ %-% దీపక్ రెడ్డి,విత్తనాభివృద్ధి సంస్థ - మన్నె సుబ్బారెడ్డి,ఏపీఐఐసీ - మంతెన రామరాజు,మార్క్ ఫెడ్ - కర్రోత్తు బంగార్రాజుఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ %-% నూకసాని బాలాజీ,,పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ - నందం అబద్దయ్య,ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ %-% పీలా గోవింద సత్యనారాయణ,లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ %-% పిల్లి మాణిక్యాలరావు,ఏపీ స్టేట్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ %-% పీతల సుజాత,,ఏపీ స్టేట్ సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ - తోట మెహర్ సీతారామ సుధీర్(జనసేన),ఏపీ ఎంఎస్ఎంఈ డీసీ %-% తమ్మిరెడ్డి శివశంకర్(జనసేన)ఏపీ టీఐడీసీవో %-% వేములపాటి అజయ్ కుమార్ (జనసేన),ఏపీటీపీసీ %-% వజ్జ బాబురావు,ఏపీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ %-% పీఎస్ మునిరత్నం

## నమ్మకం లేకుంటే జగన్ తిరుమలకు ఎందుకు వెళ్లినట్లు?

మొదటి పేజి తరువాయి

ఏపీ సీఎం చంద్రబాబు ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు. గతంలో జగన్ తిరుమల పర్యటనను ప్రస్తావిస్తూ... హిందూయేతరులు శ్రీవారి దర్శనానికి వెళ్లినపుడు ముందుగా డిక్లరేషన్ ఇవ్వడం సంప్రదాయమని, అందరూ దానిని పాటిస్తారని గుర్తుచేశారు. అయితే, క్రిస్టియన్ అయిన జగన్ మాత్రం డిక్లరేషన్ ఇవ్వకుండానే శ్రీవారిని దర్శించుకున్నాడని మండిపడ్డారు. శ్రీవారి భక్తుల మనోభావాలను కించపరిచారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో దేవాలయాల్లో జరిగిన ఘటనల పట్ల జగన్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని అన్నారు. "వెంకటేశ్వర స్వామిపై నమ్మకం ఉన్న అన్యమతస్థులు కూడా తిరుమలకు వెళ్లొచ్చు. అయితే, ముందుగా శ్రీవారిపై నమ్మకం ఉందని డిక్లరేషన్ ఇవ్వాలి. అన్యమతస్థులు ఎవరైనా సరే దీనికి అతీతులు కారు. అయితే, జగన్ మాత్రం ఈ పద్ధతిని పాటించలేదు. ప్రజలు అధికారం ఇచ్చింది సంప్రదాయాలకు వ్యతిరేకంగా పనిచేయడానికి కాదు అనే విషయం జగన్ గుర్తించలేదు. సంప్రదాయాన్ని గౌరవించకపోతే తిరుమల ఎందుకు వెళ్లారని ప్రశ్నించినందుకు మమ్మల్ని బూతులు తిట్టారు. రథం కాలిపోతే.. తేనెటీగలు కారణమని అన్నారు. తిరుమల పోటులో అగ్ని ప్రమాదం జరిగితే ఏమవుతుందంటూ నిర్లక్ష్యంగా మాట్లాడారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో భక్తుల మనోభావాలు దెబ్బతీశారు. అందుకే భగవంతుడికి అందరం క్షమాపణ చెప్పాలి. ఇక ఆయనే చూసుకుంటాడు. అపచారం చేసి ఆ అబద్ధాలను నిజాలుగా చేయాలని చూడటం స్వామి ద్రోహం" అని చంద్రబాబు ట్వీట్ చేశారు.

ప్రభాత సూర్యుడు

## సంపాదకీయం

## భక్తుల మనోభావాలు కాపాడండి!

### (విశ్లేషణ)

గత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తిరుమల లడ్డూ తయారీకి జంతువుల కొవ్వుతో తయారు చేసిన నూనె (కల్తీ అయిన నాసిరకం నెయ్యి) వాడారంటూ చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా దుమారం చెలరేగి రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తుండడం గమనార్హం. ఈ వ్యాఖ్యలు అన్ని వర్గాలలో తీవ్ర చర్చకు దారితీసాయి. తిరుమల కొండపై వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సుమారు 130 కోట్ల మంది హిందువులకు చెందిన పవిత్రమైన ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం అనడంలో ఎటువంటి సందేహం లేదు. శేషాచలవాసుడిని ఎంత గాడంగా పూజిస్తారో అంతే భక్తిభావంతో తిరుమల లడ్డూను భక్తులు స్వీకరిస్తారు. వేంకటేశ్వరుని ప్రతి రూపంగా, స్వయంగా స్వామి వారే ఇచ్చినట్లుగా తిరుమల లడ్డూను భక్తులు భావిస్తారు. అంతటి పవిత్రమైన ఏడుకొండల వాడి లడ్డూపై వివాదం చెలరేగడం బాధాకరం. కల్తీ కాలేదంటూ ప్రమాణాలకు సిద్ధం! తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వుతో తయారైన నూనె కల్తీ చేయబడిన నాసిరకం నెయ్యి వాడారంటూ వ్యాఖ్యలు చేసింది సామాన్యమైన వ్యక్తి కాదు. స్వయానా సీఎం ఆ వ్యాఖ్యలు చేయడంతో హిందువులు ఈ విషయాన్ని తేలిగ్గా తీసుకునే పరిస్థితి లేదు. సీఎం వ్యాఖ్యలు ఇలా ఉంటే టీటీడీ చైర్మన్లుగా బాధ్యతలు నిర్వర్తించిన వై.వి.సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలు ముఖ్యమంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తమ హయాంలో స్వచ్ఛమైన ఆవు నెయ్యి సరఫరా జరిగినట్లు మాజీ టీటీడీ బోర్డ్ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలు పత్రికాముఖంగా తెలిపారు. ఏమైనా ఆధారాలు ఉంటే బయట పెట్టాలని, నేను, నా కుటుంబం ప్రమాణం చేయడానికి సిద్ధం, మీరు, మీ కుటుంబ సభ్యులు ప్రమాణం చేసేందుకు సిద్దమేనా అంటూ? వై.వి.సుబ్బారెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సవాల్ విసిరారు. అదేవిధంగా మరొక మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తన హయాంలో కల్తీ చేసిన నెయ్యి సరఫరా జరిగి ఉంటే తనతో పాటూ తన కుటుంబం సర్వ నాశనం అయిపోతుంది అని, తన హయాంలో కల్తీ లేని స్వచ్ఛమైన నెయ్యి సరఫరా జరిగి ఉంటే ఈ వ్యాఖ్యలు చేసిన చంద్రబాబు నాయుడు భగవంతుని ద్వారా శిక్షింపబడతారని వ్యాఖ్యానించడం గమనార్హం. పాత కంపెనీని ఎందుకు తొలగించారు? తమ పార్టీపై కల్తీ నెయ్యి సరఫరా చేశారనే ఆరోపణలు అధికార పార్టీ చేస్తున్నందువలన ఆ విషయంపై హైకోర్ట్ సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని వైసీపీ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అప్పటి టీటీడీ ఈవో ధర్మా రెడ్డిని తొలగించి తన స్థానంలో కొత్తగా జె.శ్యామలరావును నూతన టీటీడీ ఈవోగా నియమించారు. ప్రస్తుత టీటీడీ ఈవో శ్యామలరావు రెండు నెలల క్రితం నెయ్యిలో వెజిటబుల్ ఆయిల్ కల్తీని గుర్తించినట్లు చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఒక కాంట్రాక్టర్ సప్లై చేసిన నెయ్యి శాంపిల్‌లో జంతువుల కొవ్వుతో చేసిన నూనె కల్తీ అయినట్లు రిపోర్ట్ వచ్చిందని ఆయన తెలిపారు. అదే విధంగా యాభై సంవత్సరాల నుంచి తిరుమలకు నెయ్యి సరఫరా చేసే కంపెనీని తొలగించి అర్హత లేని కంపనీలకు జగన్ ప్రభుత్వం నెయ్యి సరఫరా కాంట్రాక్టు కట్టబెట్టినట్లు వార్తలు షికారు చేస్తున్నాయి. ప్రభుత్వ పెద్దల స్వలాభానికే జగన్ ప్రభుత్వం ఈ విధంగా చేసినట్లు వార్తలు వస్తున్నాయి. నెయ్యి మార్కెట్ ధరలకు కాకుండా తక్కువ ధరలకే టీటీడీ కేటాయించినట్లు సోషల్ మీడియాలో, కొన్ని ప్రసార మాధ్యమాలలో అనేక రిపోర్టులు ప్రత్యక్షమయ్యాయి. లాభార్జన తోటే కల్తీ నెయ్యి తెచ్చారా? ఇటువంటి అక్రమాలు చేసి భారీగా ఆర్జించవచ్చు అనే ఉద్దేశ్యంతోనే నామ మాత్రపు అర్హత కూడా లేని ధర్మారెడ్డిని కేంద్ర సర్వీసుల నుంచి డిప్యుటేషన్ ద్వారా రాష్ట్రానికి తెప్పించుకుని అప్పటి ప్రభుత్వ పెద్దలు టీటీడీ ఈవోగా నియమించుకున్నట్లు విపక్ష రాజకీయ పార్టీలు, ఆధ్యాత్మిక సంఘాలు వ్యాఖ్యానించాయి. కల్తీ చేసిన నాసిరకం నెయ్యి తిరుమలకు సరఫరా చేయబడింది అనే దానికి ఇవన్నీ ఉదాహరణలుగా కూటమి పార్టీల నేతలు స్పష్టం చేస్తున్నారు. అదే సమయంలో మీడియాలో కనిపిస్తున్న రిపోర్టులు అన్నీ కూటమి ప్రభుత్వ హయాంలో సరఫరా చేయబడిన నెయ్యికి సంబంధించినవని వైసీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. గత అయిదేళ్లుగా తిరుమలలో నాణ్యత లోపించిన ప్రసాదం ఇచ్చారని, నెయ్యిలో జంతువుల కొవ్వుతో తయారు చేసిన నూనె కల్తీ అయినట్లు చూపుతున్న రిపోర్టును తాను కూడా చూశానని టీటీడీ మాజీ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులు వెల్లడించారు. ఈ విషయమై గతంలో నేను సహచర అర్చకులకు, టీటీడీ అధికారులకు తెలిపినా వారు ఆ విషయాన్ని పట్టించుకోలేదని రమణ దీక్షితులు ఆరోపించారు. ఏది సత్యం.. ఏది అసత్యం? నెయ్యి క్వాలిటీ టెస్టింగ్ కోసం రొటీన్‌గా జరిగే ప్రాసెస్‌లో రెండు నెలల క్రితం రిజెక్ట్ అయిన ల్యాబ్ రిపోర్ట్‌ను చూపి మామీద అభాండాలు వేస్తూ చంద్రబాబు నాయుడు డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పాత్రికేయుల సమావేశంలో తెలియజేశారు. ఇలా విభిన్నమైన వార్తలు ప్రస్తుతం షికారు చేస్తున్నందువలన వీటిలో ఏది వాస్తవమో? ఏది అవాస్తవమో? అర్థం కాక భక్తులు అయోమయంలో ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో సరఫరా చేయబడిన నెయ్యిలో జంతువుల కొవ్వుతో చేసిన ఆయిల్ కల్తీ చేయబడింది అనే విషయం ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను సంబంధించిన విషయం. కనుక భక్తుల మనోభావాలు దెబ్బతినకమునుపే ఈ విషయంపై సమగ్రంగా ఉన్నత స్థాయి దర్యాప్తు జరిపి నిజానిజాలు తేల్చి ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉంది. ఒక వేళ నిజంగా కల్తీ జరిగి ఉన్నట్లయితే అందుకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుని హిందువుల మనోభావాలు కాపాడవలసిన బాధ్యత కచ్చితంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిదే.

# ఎన్నికల రాష్ట్రంలో 21 మంది అధికారులపై వేటు.. కారణం ఏంటంటే?



ఢిల్లీ: ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల విధుల్లో పాల్గొంటే వారికి టీఏ, డీఏల రూపంలో అదనపు ఆదాయం లభిస్తుంది. కానీ ఎన్నికల విధులకు బదులు ప్రచారంలో పాల్గొంటే ఏం జరుగుతుంది? సస్పెన్షన్ వేటు పడుతుంది. జమ్ము కాశ్మీర్‌లో ఇదే జరిగింది. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నందుకు 21 మంది ప్రభుత్వోద్యోగులు సస్పెండ్ అవగా, మరో ఐదుగురు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను విధుల నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ప్రస్తుతం అసెంబ్లీ కల్గిన కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న జమ్ము-కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే మొదటి దశ పోలింగ్ పూర్తవగా, సెప్టెంబర్ 25 (రేపు) 2వ దశ పోలింగ్ జరగనుంది. ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో కొంతమంది ప్రభుత్వోద్యోగులు తమకు నచ్చిన రాజకీయ పార్టీల కోసం ప్రచారం కూడా చేస్తున్న విషయం ఈసీ దృష్టికి వచ్చింది. దీనిపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపించిన చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, ఆ నివేదికను ఆధారంగా చేసుకుని 21 మంది అధికారులపై సస్పెన్షన్ వేటు వేశారు. మరో ఐదుగురు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు కావడంతో వారిని విధుల నుంచి తప్పిస్తూ ఆదేశాలు జారీ చేశారు. వీరితో పాటు మరో 20 మందిని తాము పనిచేస్తున్న కార్యాలయాల నుంచి మరో ప్రాంతానికి బదిలీచేసి, ఇతర కార్యాలయాలకు అటాచ్ చేశారు. మొత్తం 51 మందిపై ఈ తరహా ఫిర్యాదులు రాగా, క్షేత్రస్థాయిలో విచారణలో ఎవరైతే రాజకీయ పార్టీలకు అనుకూలంగా ప్రచారం చేస్తున్నారని తేలిందో వారిపైనే చర్యలు తీసుకున్నామని ఎన్నికల అధికారులు వెల్లడించారు.

**2వ దశ పోలింగ్‌కు సర్వం సిద్ధం**

సెప్టెంబర్ 18న జరిగిన మొదటి దశ పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో పాటు అనూహ్య రీతిలో 60 శాతాన్ని దాటి పోలింగ్ నమోదుకావడంతో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు 2వ దశ పోలింగ్ కోసం మరింత ఉత్సాహంగా ఏర్పాట్లు చేస్తున్నారు. నిజానికి మొదటి దశలో దక్షిణ కాశ్మీర్‌లోని ఉగ్రవాద ప్రభావిత ప్రాంతాలైన పుల్వామా, కుల్గాం, షోపియాం, అనంత్‌నాగ్, దోడా, కిష్త్వార్ వంటి జిల్లాలు ఉండగా.. అక్కడ ఎన్నికల నిర్వహణ ఒక సవాలుగా మారింది. దాదాపు ప్రతి రోజూ ఉగ్రవాదులకు %-% భద్రతా బలగాలకు మధ్య కాల్పులతో దద్దరిల్లుతున్న ఈ రాష్ట్రంలో ఇప్పుడు 2వ దశ పోలింగ్ కోసం కూడా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు 3 అంచెల భద్రత కల్పించారు. రాష్ట్ర పోలీసులు, కేంద్ర పారామిలటరీ బలగాలు, ఆర్మీ యూనిట్లు ఈ భద్రతా విధుల్లో పాల్గొంటున్నాయి. లైన్ ఆఫ్ కంట్రోల్ (%వాశీజ%)కు సమీపంలో ఉన్న పోలింగ్ స్టేషన్ల వద్ద మరింత కట్టున భదిట్టమైద్రతను ఏర్పాటు చేశారు. 2వ దశలో 6 జిల్లాల్లోని 26 అసెంబ్లీ నియోజకవర్గాలకు పోలింగ్ జరగనుంది. వీటిలో కాశ్మీర్ లోయలోని గందర్బల్, శ్రీనగర్, బుద్గాం జిల్లాలు ఉండగా, జమ్ము ప్రాంతంలోని రియాసీ, రాజౌరీ, పూంఛ్ జిల్లాలున్నాయి. ఈ విడతలో మొత్తం 25.78 లక్షల మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ఈ విడతలో పోలింగ్ జరిగే ప్రాంతాల్లో నేషనల్ కాన్ఫరెన్స్ వైస్ ప్రెసిడెంట్ ఒమర్ అబ్దుల్లా పోటీ చేస్తున్న 2 నియోజకవర్గాలు ఉన్నాయి.

# చెప్పి మరీ హిజ్బుల్లా స్థానాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడి, 100 మంది మృతి, 400 మందికి గాయాలు





లెబనాన్‌లోని దక్షిణ, ఈశాన్య ప్రాంతాల్లో ఇజ్రాయెల్ సైన్యం వైమానిక దాడులు చేసింది. ఈ ప్రాంతాల్లో హిజ్బుల్లాకి చెందిన 300 స్థానాలు లక్ష్యంగా చేసుకుని దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. ఈ దాడుల విషయంపై అల్-జజీరా నివేదిక ప్రకారం ఈ దాడుల్లో కనీసం 100 మంది మరణించారని, 400 మంది గాయపడ్డారని తెలుస్తోంది. సమాచారం ప్రకారం దాడులకు ముందు ఇజ్రాయెల్ సైన్యం లెబనాన్ ప్రజలకు ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయమని సందేశం జారీ చేసింది. లెబనాన్ స్థానిక మీడియా బీరూట్‌తో సహా పలు ప్రాంతాల్లోని ప్రజలను ల్యాండ్‌లైన్ కాల్ సందేశాల ద్వారా హెచ్చరించినట్లు నివేదించింది. ఇందులో వైమానిక దాడి జరగక ముందే భవనాలను ఖాళీ చేయాలని కోరింది. ఇజ్రాయెల్ సైన్యం లెబనాన్‌లోని డజన్ల కొద్దీ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుంది. మజ్దాల్ సేలం, హులా, తౌరా, క్లయిలే, హారిస్, నబీ చిట్, హర్బాటా సహా పలు ప్రాంతాల్లో ఇజ్రాయెల్ సైన్యం వైమానిక దాడులు చేసింది.

చనిపోయిన వారిలో మహిళలు, పిల్లలు ఉన్నారు %-% లెబనాన్

లెబనీస్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం ఇజ్రాయెల్ వైమానిక దాడిలో మరణించిన వారిలో మహిళలు, పిల్లలు, పారామెడికల్ సిబ్బంది ఉన్నారు. ఆరోగ్య మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం ఈ దాడులలో కనీసం 100 మంది మరణించారు, సుమారు 400 మంది గాయపడ్డారని తెలుస్తోంది.

హిజ్బుల్లా 300 స్థానాలను లక్ష్యంగా చేసుకున్న ఇజ్రాయెల్

మీడియా నివేదికల ప్రకారం ఇజ్రాయెల్ ఆర్మీ అధికార ప్రతినిధి డేనియల్ హగారి మాట్లాడుతూ బెకా వ్యాలీలో హిజ్బుల్లాకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ పెద్ద ఎత్తున దాడికి సిద్ధమవుతోందని ఆ ప్రాంతంలోని ప్రజలు ఖాళీ చేయమని ముందుగా హెచ్చరికలు జారీ చేశారు. గ్రౌండ్ మిలిటరీ ఆపరేషన్ గురించి డేనియల్ హగారిని అడిగినప్పుడు ఇజ్రాయెల్ లెబనాన్‌లో వైమానిక దాడులు ప్రారంభించిందని చెప్పారు. ఇజ్రాయెల్ సైన్యం హిజ్బుల్లాకు వ్యతిరేకంగా భారీ ఎత్తున దాడి చేయబోతున్నందున లెబనాన్ ప్రజలు తమ భద్రత కోసం తాము హెచ్చరించిన ప్రాంతాలను ఖాళీ చేయాలని హగారి సూచించారు.

ఇజ్రాయెల్ వైమానిక దాడిలో ధ్వంసం భవనాలు

గత వారం సెప్టెంబర్ 17, 18 తేదీలలో లెబనాన్‌లో పేజర్, వాకీ-టాకీ పేలుళ్ల తర్వాత ఇజ్రాయెల్, హిజ్బుల్లా మధ్య ఉద్రిక్తత గరిష్ట స్థాయికి చేరుకుంది. ఆదివారం హిజ్బుల్లా డిప్యూటీ చీఫ్ నైస్ కస్సామ్ కూడా తమ యోధులు.. ఇజ్రాయెల్ తో యుద్ధం చేయడానికి రెడీ అయ్యారని.. రెండు దేశాల మధ్య ప్రత్యక్ష యుద్ధం ప్రారంభమైందని చెప్పారు. వాస్తవానికి ఇజ్రాయెల్ హమాస్ ల మధ్య దాదాపుగా ఒక సంవత్సరం పాటు కొనసాగుతున్న యుద్ధం మధ్య, హిజ్బుల్లా ఇజ్రాయెల్ కి చెందిన ఉత్తర ప్రాంతంపై నిరంతరం దాడి చేస్తోంది. ఈ దాడుల కారణంగా సుమారు 60 వేల మంది యూదులు ఈ ప్రాంతాన్ని విడిచిపెట్టారు. ప్రజలకు పునరావాసం కల్పిస్తామని ఇటీవల ఇజ్రాయెల్ ప్రభుత్వం చెప్పింది.

# శ్రీలంకలో నవ శకం.. కొత్త అధ్యక్షుడిగా వామపక్ష నేత అనుర కుమార దిసనాయకే






శ్రీలంకలో నవశకం మొదలయ్యింది. ఆ దేశ ప్రజలు అధ్యక్ష ఎన్నికల్లో వామపక్ష నేతకు పట్టంకట్టారు. శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో వామపక్ష నేత అనుర కుమార దిసనాయకే (56) విజయం సాధించారు. ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే, ప్రతిపక్ష నేత సజిత్ ప్రేమదాసను దిసనాయకే మట్టికరిపించారు. ఆదివారంనాటి ఓట్ల లెక్కింపులో దిసనాయకే అత్యధిక మెజార్టీతో అధ్యక్ష పీఠాన్ని సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం దేశాన్ని పట్టి పీడిస్తున్న అవినీతి, ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు తనకు 10వ అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలన్న దిసనాయకే వినతిని శ్రీలంక ఓటర్లు మన్నించారు. 2022లో తీవ్ర ఆర్థిక సంక్షోభం శ్రీలంకను కుపేసిన తర్వాత నిర్వహించిన తొలి అధ్యక్ష ఎన్నిక ఇదే కావడం విశేషం. అధ్యక్ష ఎన్నికల్లో మొత్తం పోలైన ఓట్లలో 42.31 శాతం ఓట్లు అనుర కుమార సాధించినట్లు శ్రీలంక ఎన్నికల కమిషన్ ప్రకటించింది. విపక్ష నేత సాజిత్ ప్రేమదాస 32.76 శాతం ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేకు కేవలం 17 శాతం ఓట్లు మాత్రమే దక్కాయి. 2022లో ఆర్థిక సంక్షోభం తర్వాత అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో దేశ అధ్యక్ష పగ్గాలు చేపట్టిన రణిల్.. ఆ దేశ ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు ప్రయత్నించారు. అయితే అధ్యక్ష ఎన్నికల్లో ఆయన్ను శ్రీలంక ప్రజలు పూర్తిగా నిరాకరించారు. శ్రీలంక నూతన అధ్యక్షుడిగా అనుర కుమార దిసనాయకే సోమవారంనాడు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు నేషనల్ పీపుల్స్ పవర్ పార్టీ ప్రకటించింది. 2019 అధ్యక్ష ఎన్నికల్లో దిసనాయకేకు కేవలం 3 శాతం ఓట్లు మాత్రమే దక్కగా.. ఇప్పుడు 42.31 శాతం ఓట్లు సాధించడం విశేషం. పెద్దగా రాజకీయ నేపథ్యం లేని దిసనాయకే.. ఈ అధ్యక్ష ఎన్నికల్లో అనూహ్య విజయం సాధించారు.

అధ్యక్ష ఎన్నికల్లో ఓటే వేస్తున్న అనుర కుమార..

శ్రీలంక అధ్యక్ష ఎన్నికల పోలింగ్ శనివారం జరగ్గా.. ఆదివారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. మొదట తొలి ప్రాధాన్యతా ఓట్లను లెక్కించినప్పటికీ%ొ% అందులో విజయానికి అవసరమైన 50 శాతానికి పైగా ఓట్లు ఏ అభ్యర్థికీ రాలేదు. దీంతో గెలుపును నిర్ధరించేందుకు రెండో రౌండ్ కౌంటింగ్ చేపట్టారు. ఇందులో మార్క్సిస్ట్ నేత కుమార దిసనాయకే విజయం సాధించారు. దేశ ప్రజలు మార్పు కోసం ఓటు చేశారన్న దిసనాయకే.. దేశ ప్రజలు ఆకాంక్షలు నెరవేర్చేందుకు అధ్యక్షుడిగా పనిచేస్తానని చెప్పారు. ఇది ఒకరి విజయం కాదని.. దేశ ప్రజలందరి విజయమని పేర్కొన్నారు.

అనుర కుమార ట్వీట్..

శ్రీలంకలోని భారత హై కమిషనర్ సంతోష్ ఝా.. శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో ఘన విజయం సాధించిన అనుర కుమార దిసనాయకేను కలిసి అభినందనలు తెలిపారు. ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతానికి అనుర కుమార నాయకత్వంతో కలిసి పనిచేసేందుకు భారత్ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## పేరువంచ గ్రామ పంచాయతీ లో
# వైద్య ఆరోగ్య శాఖ వైద్యశిబిరం

-ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ నవ్యకాంత్ ఆధ్వర్యంలో




కల్లూరు - ప్రభాత సూర్యుడు: పేరువంచ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామ ప్రజలకు మరియు గ్రామ పంచాయితీ సిబ్బంది కీ ప్రాథమిక వైద్య ఆరోగ్యం శాఖ డాక్టర్ శ్రీవిద్య ప్రత్యేక వైద్య శిబిరం ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరం లో సీజనల్ వ్యాధుల తో మరియు అనారోగ్య కారణంగా ఇబ్బంది పడుతున్న వారికీ ఏ.యన్.యమ్ లు మందులు పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ శ్రీ విద్య, సూపర్ వైజర్ గుండప నేని రామారావు, ఏ.యన్. యమ్ లు పద్మా, సుశీల,పంచాయతీ కార్యదర్శి రాజు, ఆశాలు కామేశ్వరి, ప్రభావతి, వెంకటనర్సమ్మ, మీనా మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బంది కీ ఇన్సూరెన్స్ చేయించిన కార్యదర్శి రాజు



కల్లూరు-ప్రభాత సూర్యుడు: మండల పరిధిలో పేరువంచ గ్రామ పంచాయతీ కార్యలయం నందు పంచాయతీ సిబ్బందికి ప్రమాద బీమా కింద పంచాయతీ కార్యదర్శి తపాలా శాఖ ద్వారా టాటా ఏ.ఐ.జి. కంపెనీ నుండి ఒక్కో పంచాయతీ సిబ్బంది కీ పదిహేను లక్షలు రూపాయల విలువ గల ఇన్సూరెన్స్ చేయించడమైనది. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ వారు,గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది గోపాల్ రావు, పుల్లారావు, వెంకటేశ్వరావు, రామకృష్ణ, సురేష్ పాల్గొన్నారు.

## ఐక్యతే క్రైస్తవ సమాజానికి మేలు




వెంసూర్ - ప్రభాత సూర్యుడు: క్రైస్తవ సేవకులు ప్రజలు ఐక్యంగా ఉండడం ద్వారా క్రైస్తవ సమాజానికి మేలు జరుగుతుందని అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్ అన్నారు. మండల పరిధిలో పల్లెవాడ గ్రామంలో మంగళవారం బేతేల్ బాప్టిస్ట్ చర్చి నందు ఏఐసీసీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ పాస్టర్ తేళ్ల ఎబినేజర్ అధ్యక్షతన సేవకుల సహవాస కూడిక జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి దర్నసి బాలరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ ప్రజల సంక్షేమం కోసం క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దీని ద్వారా అందించే సంక్షేమ పథకాలు పొందుకునేందుకు క్రైస్తవులు ఐక్యంగా ఉండి సాధించుకోవాలని కోరారు. ప్రభుత్వం క్రైస్తవ సంక్షేమము పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలని కోరారు. క్రైస్తవులకు మందిర నిర్మాణాలకు ప్రహరీ గోడల మరమ్మతులకు ఆర్థిక సహాయం చేయాలని, కమ్యూనిటీ భవనం, స్మశానవాటికలకు స్థలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. క్రైస్తవ సమాజం పట్ల ఏఐసీసీ నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు.



మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

మండల అధ్యక్షులుగా రెవ మోదుగు ఒనేసీము, ఉపాధ్యక్షులు బ్రదర్ పి రామారావు, ప్రధాన కార్యదర్శి పాస్టర్ కె జాన్ బిల్ మోరి, సహాయ కార్యదర్శి పాస్టర్ జె రవి, కోశాధికారి పాస్టర్ ఆర్



మోషే, కార్యవర్గ సభ్యులు బ్రదర్ కె కోర్నేలీ, బ్రదర్ ఏ సాంబయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో మీడియా సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి డేవిడ్ రాజు,నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కెనడి రాజు ,బ్రదర్ తెళ్లురి సంజీవరావు, పాస్టర్ అసోసియేషన్ తెలంగాణ వ్యవస్థాపకులు జయరాజు, సత్తుపల్లి అధ్యక్షులు నిరీక్షణ రావు,పరం జ్యోతి,సుందర రాజు,జీవన్ పలువురు సేవకులు పాల్గొన్నారు.

## ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో ఆకస్మిక తనిఖీలు చేసిన మంత్రి తుమ్మల



ఖమ్మం -ప్రభాత సూర్యుడు : ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పెసలు మరియు మిరప కొనుగోలు కేంద్రం వద్ద కొనుగోళ్లను పరిశీలించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల. మంత్రి తుమ్మల మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర విషయంలో మార్కెట్ అధికారులు అప్రమత్తం గా ఉండాలి. ఖమ్మం మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా అప్ గ్రేడ్ చేస్తాం. ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటలు గిట్టుబాటు కు అమ్ముకోవడం లో మార్కెట్ లో సౌకర్యాలు ఉండాలి. రైతులు ప్రయోజనాల విషయంలో రాజీ పడొద్దు అని సూచించారు. ఈ కార్యక్రమం లో రైతులు రాజకీయ నాయకులు ప్రముఖులు పాల్గొన్నారు.

## అమ్మపాలెం, ముచ్చారం ప్రజలు వరద బాధితులకు సహాయం



సత్తుపల్లి - ప్రభాత సూర్యుడు: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద వేంసూరు మండలం, అమ్మపాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ మరియు కల్లూరు మండల ముచ్చారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సత్తుపల్లి ఎమ్మెల్యే పిలుపు మేరకు మన ఖమ్మం మనం అంటు అమ్మపాలేం గ్రామ ప్రజలు తరుపున వరద భాదితులకు 8 క్వింటాల బియ్యం ను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కి అందించిన అమ్మపాలెం కాంగ్రెస్ పార్టీ నాయకులు. అలాగే కల్లూరు మండలం ముచ్చారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వరద భాదితులకు 10,000 రూపాయలు నగదు మరియు 6.50 క్వింటాల బియ్యం ను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లకు అందించిన ముచ్చారం కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ రెండు మండలాల కు చెందిన గ్రామా ప్రజలకు అలాగే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## 'సోషల్' స్ట్రాటజీని నమ్ముకున్న కాంగ్రెస్..
# రేవంత్ ఏం ఆదేశాలిచ్చారు?

ప్రస్తుతం ట్రెండ్ అంతా సోషల్ మీడియాదే. సోషల్ మీడియా ప్రజలను ఏ స్థాయిలో ప్రభావితం చేస్తున్నదో అందరికీ తెలిసిందే. %శ% కానీ.. ఇన్ స్టా కానీ.. ఫేస్ బుక్ కానీ.. ఇలా ఏ ప్లాట్ ఫాం తీసుకున్నా ప్రతీదాంట్లోనూ ప్రజలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతున్నారు. అయితే.. సోషల్ మీడియా వాడకంలోనూ పలు పార్టీలు ముందు వరుసలో ఉన్నాయి. నిత్యం తమ పార్టీ గురించి వివరిస్తూనే.. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపేందుకు వాడుతున్నారు. ఏ చిన్న అంశాన్ని అయినా సోషల్ మీడియా వేదికగా ఎత్తిచూపుతున్నారు. పార్టీల మధ్య నిత్యం సోషల్ మీడియాలో విమర్శలు, ప్రతివిమర్శలు చూస్తూనే ఉంటాం. లేదంటే స్కామ్‌లు, అవినీతి అక్రమాలను సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేస్తుంటారు. ఒకవేళ ప్రభుత్వాలు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటే.. ప్రభుత్వం ప్రజల కోసం చేస్తున్న సేవలను, అమలు చేస్తున్న పథకాలను, తీసుకుంటున్న కొత్త కొత్త నిర్ణయాలను ఎప్పటికప్పుడు అందులో పోస్ట్ చేస్తుంటారు. రోజూ పార్టీల మధ్య, అధికార, ప్రతిపక్ష నేతల మధ్య ఏదో ఒక రచ్చ సైతం సోషల్ మీడియాను రెగ్యులర్‌గా ఫాలో అయ్యే వారికి కనిపిస్తూనే ఉంటుంది. ఒకనొక సందర్భాల్లో సోషల్ మీడియా పార్టీల గెలుపు, ఓటములపైనా ప్రభావితం చూపిస్తున్న దాఖలాలూ ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రానికి వచ్చేసరికి అన్ని పార్టీలకు సోషల్ మీడియా అకౌంట్లు ఉన్నాయి. నిత్యం ఆయా పార్టీలు, ఆయా పార్టీల నేతల అప్‌డేట్స్ అందులో పడుతూనే ఉంటాయి. అయితే.. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాను వాడడంలో అన్ని పార్టీల కంటే ముందుంది. మిలియన్ల కొద్దీ ఫాలోవర్స్ ఉన్న ఎక్స్ అకౌంటులో ఆ పార్టీ చాలావరకు యాక్టివ్ రోల్ పోషిస్తోంది. ముందు నుంచీ ఆ పార్టీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంది. ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని ఆ పార్టీ అధినేత కేసీఆర్ సైతం అటు నేతలకు, ఇటు కార్యకర్తలకు చాలా సందర్భాల్లోనూ సూచించారు. ఈ క్రమంలో ఇటీవల రాష్ట్రంలో ఆ పార్టీ అధికారం కోల్పోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. రేవంత్ రెడ్డి బాధ్యత చేపట్టి కూడా పది నెలలు గడిచింది. అయితే.. రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి బీఆర్ఎస్ పార్టీ ఆయనపై అటాక్



చేస్తూనే ఉంది. నిత్యం సోషల్ మీడియా వేదికగా ఎప్పటికప్పుడు ప్రభుత్వంలోని లోపాలను ఎత్తిచూపుతున్నారు. నిత్యం పదుల సంఖ్యలో పోస్టు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై విరుచుకుపడుతోంది. కేటీఆర్ నిత్యం రేవంత్ పై, కాంగ్రెస్ పార్టీపై, ప్రభుత్వంపై ట్విటర్ వేదికగా ఫైర్ అవుతూనే ఉన్నారు. ఆయనతోపాటే హరీశ్ రావు, ఇంకా చాలా మంది నేతలు తమతమ అభిప్రాయాలను, విమర్శలను పంచుకుంటున్నారు. అయితే.. సోషల్ మీడియాలో బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారానికి తాము సరైన కౌంటర్ ఇవ్వలేకపోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంచనాకు వచ్చారు. ఆ పార్టీ ప్రభుత్వం వైఫల్యాలంటూ పెద్ద మొత్తంలో అబద్ధాలు ప్రచారాలు చేస్తుంటే.. పార్టీ నుంచి కానీ, ప్రభుత్వం తరఫున కానీ అంత స్థాయిలో కౌంటర్ ఇవ్వలేకపోతున్నామని నేతలతో అన్నారట. బీఆర్ఎస్ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని నిర్ణయం తీసుకున్నారని టాక్. ఎంతసేపూ ప్రెస్‌మీట్లు పెట్టి కౌంటర్లు ఇస్తున్నప్పటికీ.. వాటికి మీడియాలో ప్రచారం లభిస్తున్నప్పటికీ అంతగా మైలేజ్ రావడం లేదని రేవంత్ మనసులో నాటుకుపోయినట్లు తెఅధికారిక '%శ%' అకౌంట్లను మరింత యాక్టివ్ చేయాలని ఆదేశాలిచ్చారని సమాచారం. బీఆర్ఎస్ నేతలిసింది. అందుకే.. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాతోపాటు ప్రభుత్వంలోని ఆయా విభాగాలకు సంబంధించిన లు చేస్తున్న ఆరోపణలపై అప్పటికప్పుడు ఆయా విభాగం నుంచే కౌంటర్ వెళ్లాలని సూచించారట. సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి పాజిటివిటిని తీసుకెళ్లాలని ఆయన ఉద్దేశమని తెలుస్తోంది.

# అద్గదీ పవన్ 'పవర్' అంటే..!



కూటమిలో మిత్రపక్షంగా ఉన్నప్పటికి అధికార పక్షమనే మర్రిచెట్టు నీడలో విశ్రాంతి తీసుకోవటమే తప్పించి.. తమ సత్తా చాటుకునే రాజకీయ మిత్రపక్షాలు తక్కువగా కనిపిస్తాయి. అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు జనసేన అధినేత పవన్ కల్యాణ్. ఏపీ రాజకీయ ముఖచిత్రాన్నే తీసుకుంటే.. ఎన్డీయే కూటమి సర్కారులో పవన్ కున్న సీట్లు 21 మాత్రమే. టీడీపీకి ఉన్న సీట్లు 135. బీజేపీకి 8 మంది ఎమ్మెల్యేలుఉన్నారు. తెలుగుదేశానికి ఉన్న 135 సీట్ల బలంలో కేవలం 17 శాతం సీట్లు మాత్రమే జనసేనకు ఉన్నాయి. ఒక ప్రభుత్వంలో ఈ స్థాయిలో బలం ఉన్న పార్టీకి ఉండే ప్రాధాన్యత నామ మాత్రంగా ఉంటుంది. కానీ.. పవన్ ప్రత్యేకత వేరు. దీనికి చంద్రబాబు నాయుడ్ని కూడా అభినందించాల్సిందే. తన పరిమితుల గురించి ఆయన తెలుసుకోవటంతో పాటు.. తనకు భారీ ఎదురుదెబ్బ తగిలిన వేళలో మిత్రుడి హోదాలో తనకు అండగా నిలిచిన పవన్ విషయంలో ఆయన ప్రత్యేకమైన అభిమానాన్ని ప్రదర్శించటం కనిపిస్తుంది. అదే టైంలో పవన్ ప్రస్తావన ఇక్కడ తీసుకురావాల్సిందే. సాధారణంగా ఏ రాజకీయ అధినేత అయినా సరే..తాము అధికారపక్షంలో భాగస్వామ్యంగా ఉంటే.. వారి డిమాండ్లు.. వారి కోరికలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ విషయంలో పవన్ మాత్రం భిన్నమైన ధోరణిని ప్రదర్శిస్తున్నారు. తన వైపు నుంచి ఎలాంటి ఆబ్లిగేషన్లు రాకుండా చూసుకుంటున్నారు. తలనొప్పుల్ని తీసుకురాకుండా జాగ్రత్తలు తీసుకోవటంతో పాటు.. తన పరిధిని మీరకుండా వ్యవహరిస్తున్న వైనం చంద్రబాబుకు సైతం ఆశ్చర్యాన్నికలిగించేదే. ఎందుకుంటే... ఆయన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎంతోమంది మిత్రుల్ని చూశారు. ఎంతోమంది రాజకీయ పార్టీ అధినేతలతో కలిసి పని చేశారు. మిగిలిన వారి తీరుకు పవన్ భిన్నంగా ఉండటం.. తన వ్యక్తిగత ప్రయోజనాలు.. పార్టీ ప్రయోజనాల పేరుతో ఇబ్బంది పెట్టే ధోరణికి దూరంగా ఉండటం పవన్ ప్రత్యేకతగా చెప్పాలి. అదే సమయంలో.. సమయం వచ్చినప్పుడు తన స్థాయిని విస్తరించుకుంటూ పోయే తీరును పవన్ ప్రదర్శించటం కనిపిస్తుంది. తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ విషయంలో సీరియస్ గా ఉన్న పవన్ కల్యాణ్.. టీటీడీ ఈవో శ్యామలరావును పిలిపించుకోవటం.. లడ్డూ ఎపిసోడ్ గురించి వివరాల్ని ఆరా తీయటం చూసినప్పుడు.. అవసరం రావాలే కానీ తన పవర్ ను చూపించే విషయంలో పవన్ అస్సలు తగ్గరన్న విషయాన్ని తన చేతలతో చేసి చూపిస్తున్నారన్న మాట వినిపిస్తోంది. సాధారణంగా ఇంతటి సంచలన విషయాలపై ముఖ్యమంత్రి రివ్యూ చేస్తారు. సీఎం సమీక్షించిన తర్వాత డిప్యూటీ సీఎం పెద్దగా చేసేదేమీ లేదు. కానీ.. తాజా ఎపిసోడ్ లో పవన్ మాత్రం భిన్నంగా వ్యవహరించారు. లడ్డూ కల్తీ విషయంలో తానెంత సీరియస్ గా ఉన్నానన్న విషయాన్ని చెప్పటమే కాదు.. భక్తుల మనోభావాల విషయంలో రాజీ అన్నది లేదన్న విషయాన్ని స్పష్టం చేయటం చూస్తే.. అవసరమైన వేళ పవర్ చూపించే విషయంలో బాబును దాటేస్తానన్న సంకేతాల్ని ఇచ్చారని చెప్పాలి.

## విద్యతోపాటు సేవా దృక్పథం కలిగి ఉండాలి

- ఇన్స్పెక్టర్ మందాడి ప్రవీణ్ రెడ్డి




పటాన్ చెరు - ప్రభాత సూర్యడు: విద్యార్థులు విద్యతో పాటు సేవా దృక్పథం కలిగి ఉండాలని పటాన్ చెరు ఇన్స్పెక్టర్ మందాడి ప్రవీణ్ రెడ్డి అన్నారు. జాతీయ సేవ పథకం (ఎన్ఎస్ఎస్ ) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పటాన్ చెరువు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జాతీయ సేవా ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ వడ్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పటాన్చెరువు ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు సేవ దృక్పథం కూడా కలిగి ఉండాలని పేర్కొన్నారు. చిన్న తనం నుండే సేవాభావాలను అలవర్చుకోవాలని అన్నారు. సమాజంలో జరిగే ఆకస్మిక ప్రమాదాల పట్ల విద్యార్థులు, యువత మానవతా దృక్పథంతో స్పందించాలని కోరారు. మన కళ్ళ ముందు జరిగే రోడ్డు ప్రమాదంలో గురైన క్షతగాత్రును మనకెందుకులే అని వదిలేయకుండా సకాలంలో స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజలకు సేవలు చేయడము భగవంతుడు ఇచ్చిన గొప్ప వరమని హితువు పలికారు. శారీరక, మానసిక, దృఢత్వం కోసం విద్యార్థులు క్రీడలలో సైతం పాల్గొనాలని, దేశానికి గొప్ప క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు. మానవసేవే మాధవసేవ అని పెద్దలు చెప్పిన నానుడిని గుర్తు చేశారు. దేశ భవిష్యత్తు మొత్తం భావితరాలుగా ఎదిగే విద్యార్థులపై ఉన్నదని, విద్యార్థులను ఉత్తేజపరుస్తూ మాట్లాడారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ..ఎన్ఎస్ఎస్ మోటోనే విద్యార్థుల సేవ కార్యక్రమము అని అన్నారు. విద్యార్థులు స్వచ్ఛందంగా ఎన్ఎస్ఎస్ లో భాగస్వాములు కావాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆకుల వెంకటేశం మాట్లాడుతూ.. నిష్పక్షపాతంగా విద్యార్థులు సేవలు అందించే కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని అన్నారు. పరిసర ప్రాంతాల శుభ్రత దాని యొక్క ప్రాముఖ్యత చక్కగా వివరిస్తూ విద్యార్థులకు అర్థమయ్యే భాషలో తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఆనుకుని ఉన్న ప్రభుత్వ గ్రంథాలయం పరిసర ప్రాంతాలలో స్వచ్ఛ పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. పరిశుభ్రత లో విద్యార్థులను మమేకం చేశారు. ఈ కార్యక్రమంలో వకృత్వ, వ్యాసరచన పోటీలను నిర్వహించి ముఖ్య అతిథిగా వచ్చిన సిఐ ప్రవీణ్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఇందులో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రవీణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ నిర్వాహకులు కరుణ కుమారి, డాక్టర్ షరీఫ్ మియ, డాక్టర్ మంజుశ్రీ, డాక్టర్ పూనమ్, శివ దీప్తి, కాసిం విద్యార్థులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సిద్దిపేట కళాశాలలో విద్యార్థి కమిటీల నియామకం



సిద్దిపేట అర్బన్ - ప్రభాత సూర్యుడు: సిద్దిపేట పట్టణ కేంద్రంలోని దీక్ష జూనియర్ కళాశాలలో బిఆర్ఎస్ విద్యార్థి విభాగ ఆధ్వర్యంలో నూతన కమిటీలను నియమించడం జరిగింది.. కళాశాల బాయ్స్ కమిటీ అధ్యక్షులు సాంద్ర అభిలాష్ ఉపాధ్యక్షులు నిఖిలేశ్వర్ రెడ్డి,కార్తీక్ ప్రధాన కార్యదర్శి : సాయి చరణ్ గర్ల్స్ కమిటీ అధ్యక్షురాలు చింతల అక్షయ ఎంపీసి ఉపాధ్యక్షురాలు అనూష ,చందన ప్రధాన కార్యదర్శి శిరీష కళాశాల ఉమ్మడి సమన్వయకర్తగా కొమ్మిడి సూర్య ఎంపీసి విభాగం నుండి నియమించడం జరిగింది. బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షులు రెడ్డి యాదగిరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ మండలం అధ్యక్షులు బండి శ్రీకాంత్, చిన్న కోడూరు మండల అధ్యక్షులు గుజరాజు గార్ల తో కలిసి మాట్లాడుతూ... నూతనంగా ఎంపికైనటువంటి విద్యార్థి కమిటీల తమ్ముళ్లకు చెల్లెళ్లకు బిఆర్ ఎస్ వి పక్షాన శుభాకాంక్షలు తెలిపారు సిద్దిపేట నియోజకవర్గంలో అన్ని రకాల వసతులతో కూడినటువంటి విద్యాసంస్థలను



నెలకొల్పినటువంటి ఘన చరిత్ర మన బిఆర్ఎస్ పార్టీది, మన ఎమ్మెల్యే హరీష్ రావు విద్యరంగా సమస్యల పట్ల అదేవిధంగా కళాశాలలో సమస్యల పట్ల మీకు వారధిగా మేముంటామని మీకు ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకువచ్చే పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు... సిద్దిపేట నలుమూలల గత 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో సిద్దిపేటలో 2 మెడికల్ కళాశాలలు, 4 పాలిటెక్నిక్ కళాశాలలు, ఫార్మసీ కళాశాల, నర్సింగ్ కళాశాలలు విద్యార్థులకు అందుబాటులో తెచ్చినటువంటి ఘనత కెసిఆర్ హరీష్ రావు ది అని అన్నారు. హరీష్ రావు ప్రత్యేక కృషి తో సిద్దిపేటకు వెటర్నరీ కళాశాలను తీసుకొస్తే సీఎం రేవంత్ రెడ్డి వారి నియోజకవర్గానికి తరలించకపోవడం దుర్మార్గమని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ ఎస్ వి ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి భానుచందర్, పట్టణ బిఆర్ ఎస్ వి ప్రధాన కార్యదర్శి నాగరాజు,మండల బిఆర్ ఎస్ వి ఉపాధ్యక్షులు గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, బిఆర్ ఎస్ వి సోషల్ మీడియా కన్వీనర్ జానకి చందు, బిఆర్ ఎస్ వి నాయకులు రజినీకాంత్ రెడ్డి పలువురు బిఆర్ ఎస్ వి నాయకులు పాల్గొన్నారు.